# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు,** — విజయవాడ

గౌరవ ముఖ్యమంత్రి, — తేది: 29.08.2015

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : విలీన మండలాల్లో వివిధ శాఖలలోని ఉద్యోగుల ఖాళీలు భర్తి చేయాలని, ప్రజలెదుర్కొంటున్న ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

**× × ×**

తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లానుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం అయిన మండలాల్లో వివిధ ప్రభుత్వ శాఖలలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీలున్నాయి. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నారు. అలాగే ఇతర సమస్యలు కూడా చాలా అపరిష్కృతంగా వున్నాయి. పోస్టుల ఖాళీల వివరాలు దిగువనిస్తున్నాను. ఆ పోస్టుల భర్తీకి ఇతర సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మొత్తం 290 మంది వికలాంగులకు గాను కేవలం 70 మందికి మాత్రమే పెన్షన్లు వస్తున్నాయి. మిగిలిన 220మందికి రావడంలేదు. సుమారు 250 మంది పేదల కార్డులకు ఆధార్ లింక్ లేదని రేషన్ నిలిపివేశారు. మధ్యాహ్న భోజన పథకం గ్రూపులకు 9 నెలలనుండి చెల్లింపులు జరగని కారణంగా రూ.6.52 లక్షలు బకాయిలు పేరుకుపోయాయి. ఈ సెంటర్లకు జి.సి.సి. బియ్యం తప్ప ఇతర సరుకులు ఏవి ఇవ్వడంలేదు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**<u>లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు :</u>** ఈ ప్రాంతంలో 70 వరకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలున్నాయి. వీటిద్వారా 12 నుండి 15వేల ఎకరాల భూమి సాగు అవుతున్నది. ఈ మూడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనం అయిన తర్వాత ఏ.పి. ఐ.టి.డి.ఏ నిధులు విడుదల చేయడంలేదు. విద్యుత్ సరఫరా లేక, పైపుల లీకేజితో కాలువలు ఎండిపోయాయి. మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ఆగిపోయాయి.

☆ ఆర్.డి.ఓ.కోర్టు ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో వున్నాయి. భద్రాచలం తెలంగాణా రాష్ట్రంలో వుండడంతో ఈ ప్రాంత ప్రజలకు ఆ సదుయాపాయలు లేకుండా పోయాయి. వాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. ఆర్.టి.సి బస్ డిపో భద్రాచంలం(తెలంగాణా)లో వుంది. విద్యార్థిని, విద్యార్థులు బస్‌పాసులకోసం అవస్థలు పడుతున్నారు.

## <u>ఖాళీ పోస్టుల వివరాలు</u>

**<u>రెవెన్యూ శాఖ:</u>** కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు డిప్యూటీ తహసిల్దారు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు, కంప్యూటర్ ఆపరేర్, ఇ.ఓ.ఆర్.డి పోస్టులు ఖాళీగా వున్నాయి.

**<u>వి.ఆర్.ఓ.:</u>** గ్రామాలలో వి.ఆర్.ఓ.లు ప్రధానం. అయితే ఎటపాక, కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు, కూనవరం మండలాలలో మొత్తం 87మంది వి.ఆర్.ఓలకు గాను 57 పోస్టులు ఖాళీగా వున్నాయి.

**<u>వి.ఆర్.ఏ.:</u>** కుక్కునూరు మండలంలో 3, వేలేరుపాడు మండలంలో 4 పోస్టులు ఖాళీగా వున్నాయి.

**<u>ఎం.డి.ఓ.ఆఫీసులు:</u>** కుక్కునూరు మండలంలో ఆఫీసు సూపరింటెండెంట్, జూనియర్ ఆసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ లేరు. వేలేరుపాడు మండలంలో ఎం.డి.ఓ ఆఫీసులో సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటరు, నాలుగు పంచాయితి కార్యదర్శుల పోస్టులు ఖాళీగా వున్నాయి.

**"కొనసాగింపు – 2"**

**ఎం.ఇ.ఓ.ఆఫీసులు:** కుక్కునూరు మండలంలో ఎం.ఇ.ఓ, కంప్యూటర్ ఆపరేటర్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వున్నాయి. వేలేరుపాడు మండలంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వున్నాయి.

**విద్యుత్ శాఖ:** లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్‌తో సహా మొత్తం 12 పోస్టులు ఖాళీగా వున్నాయి.

**విద్యా సంస్థలు:** ఏటపాకలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 18మంది ఉపాధ్యాయ పోస్టులకు గానూ 9 మంది మాత్రమే పనిచేస్తున్నారు. మిగతా 9 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ స్కూలు విద్యార్థినులు కూర్చోడానికి బల్లలు కూడా లేక నేలమీదనే కూర్చోవాల్సి వస్తున్నది. వాచ్‌మెన్, శ్కావెంజెర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. పిల్లలకు నోట్ పుస్తకాలు మరియు ఇంగ్లీష్ మీడియం టెక్ట్స్ బుక్స్ సరఫరా లేదు.

- ☆ **లక్ష్మీ పురం:** మండల పరిషత్ సెంకండరి స్కూలులో 8 టీచరు పోస్టులకు గాను కేవలం ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నారు. 6 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం కూడా లేదు. తరగతి గదులకు తక్షణ మరమ్మత్తులు అవసరం.
- ☆ **ఎడుగురాళ్ళపల్లి:** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 18 పోస్టులకు గాను 9 పోస్టులు ఖాళీగా వున్నాయి. పనిచేస్తున్న 9మందిలో ఇద్దరు కాంట్రాక్టు టీచర్లు, సగం మంది విద్యార్థులకు నోట్ బుక్స్ సరఫరా చేయలేదు. ఏ ఒక్క విద్యార్థికి టెక్ట్స్ బుక్స్ సరఫరా చేయలేదు. ఈ సంవత్సరం ఇంతవరకు సబ్బులు తదితర కాస్మోటిక్ వస్తువులకు డబ్బులు చెల్లించలేదు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత వుండడంలేదు.
- ☆ **రేపాక:** లో గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కల టీచర్ పోస్టులు ఖాళీగా వున్నాయి.
- ☆ **కూనవరం:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 11 జూనియర్ లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. డిప్యూటేషన్‌పై వచ్చిన ముగ్గురు లెక్చరర్స్ తిరిగి వెళ్ళిపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. బల్లలు, టేబుల్స్ లాంటి ఫర్నీచర్ లేదు. విద్యార్థులు బలవంతంగా నేలమీదనే కూర్చోవాల్సి వస్తున్నది. ప్రయోగశాల ఉన్నప్పటికీ అవసరమైన రసాయనాలు, ల్యాబ్ టెక్నీషియన్ లేని కారణంగా, నిరుపయోగంగా వుంది.
- ☆ **వి.ఆర్.పురం:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌తోసహా సిబ్బంది లేరు. కేవలం ఒక్క యు.డి.సి.తోనే కళాశాల నడుస్తున్నది.
- ☆ **సున్నంవారి గూడెం:** గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాలలో 10 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇంగ్లీషు, లెక్కల టీచర్లు లేరు. తెలంగాణా రాష్ట్రంలో నాన్ టీచింగ్ సిబ్బందికి రూ. 12,000/-లు చెల్లిస్తుండగా ఇక్కడ రూ. రూ. 9,000/-లు మాత్రమే చెల్లిస్తున్నారు.
- ☆ **సోముల గూడెం:** గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్-2, లెక్కలు -2, హిందీ-2, బయాలజి,-1 టీచరు పోస్టులు ఖాళీగా వున్నాయి.
- ☆ **చింతూరు:** ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 14 లెక్చరర్ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇక్కడి విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్ సరఫరా చేయడంలేదు.
- ☆ **కుంటూరు:** ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టరు లేరు. ఇన్‌ఛార్జి డాక్టరు కూడా స్వచ్ఛభారత్ అభియాన్ క్యాంప్‌లో పాల్గొనడానికి వెళ్ళారు.
- ☆ **ఎడుగురాళ్ళ పల్లి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు, నర్స్ లేరు.
- ☆ **వి.ఆర్.పురం:** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు పారామెడికల్ సిబ్బంది పోస్టులు ఖాళీగా వున్నాయి.

ఉద్యోగుల ఖాళీ పోస్టుల భర్తీతో సహా మిగిలిన సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి